

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -179 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం 8 అక్టోబర్ 2026

జంతర్‌మంతర్ ఉద్రిక్తం

రాహుల్, ప్రియాంక సహా విపక్ష ఎంపీలు అరెస్ట్






దేశవ్యాప్తంగా 'సర్' ప్రకంపనలు..
దిల్లీలో మరోసారి ఉద్రిక్త వాతావరణం
జంతర్‌మంతర్ వద్ద విపక్ష ఎంపీల ఆందోళన!
నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన

న్యూఢిల్లీ, అక్టోబర్ 07(రిపబ్లిక్ న్యూస్):
దిల్లీలో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విపక్ష ఎంపీల సమావేశం అనంతరం, ఈసీ కార్యాలయానికి వెళ్లడానికి ప్రతిపక్ష ఎంపీలు సిద్ధంకావడంతో ఎన్నికల కమిషన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తీరును ఖండిస్తూ, ఆయన రాజీనామా డిమాండ్‌తో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగారు. జంతర్ మంతర్ నిరసనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మిగతాది 2లో...


వికసిత భారత్ లక్ష్యం సాధిద్దాం

'మనం సాధించగలం' అంటూ మోదీ నినాదం

ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీ
2047 నాటికి వికసిత భారత్‌తో పాటు ఐదు భారీ లక్ష్యాల ప్రకటన



న్యూఢిల్లీ, అక్టోబర్ 07(రిపబ్లిక్ న్యూస్):
ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు. తాను ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, బుధవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలని పిలుపునిచ్చారు. మిగతాది 2లో...



ఇద్దరు శాస్త్రవేత్తలకు
కెమిస్ట్రీ నోబెల్

అణువుల రహస్యాన్ని ఛేదించిన పరిశోధన..
ఫ్రాన్స్ శాస్త్రవేత్త హెన్రీ కగన్, జపాన్ శాస్త్రవేత్త కెన్సో సోయ్‌లకు పురస్కారం
అణువుల అసమానత, స్వీయ ఉత్ప్రేరణపై పరిశోధనలకు ఈ గౌరవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 07(రిపబ్లిక్ న్యూస్):
రసాయన శాస్త్రంలో, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 2026 నోబెల్ బహుమతిని ఇద్దరు శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. మిగతాది 2లో...

రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ

ఎస్‌డీఎఫ్ రేటు 5.25 శాతానికి చేరిక
ఎంఎస్‌ఎఫ్, బ్యాంక్ రేటు 5.75 శాతానికి పెంపు
ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక
క్రూడ్ ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటిన ప్రభావం
రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలపై అంచనాలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 07(రిపబ్లిక్ న్యూస్):
ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి చేరింది. మిగతాది 2లో...

రాష్ట్ర ప్రాజెక్టులపై చర్చ

ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుపై ప్రధానంగా చర్చ
రెండు రోజుల పర్యటనలో ప్రధాని, పలువురు కేంద్ర మంత్రులతో సమావేశం



న్యూఢిల్లీ, అక్టోబర్ 07(రిపబ్లిక్ న్యూస్):
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే విషయంలో జిల్లాల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణపై 2లో...

పోరాటం ఆగదు

అడ్డుకున్న ఢిల్లీ పోలీసులపై రేవంత్ రెడ్డి అసహనం
ఢిల్లీలో రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకున్న పోలీసులు
ఘటనను తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి
రాహుల్‌ను కలిసేందుకు యత్నించిన రేవంత్‌ను అడ్డుకున్న పోలీసులు
ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్
ఈసీని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆరోపణ



న్యూఢిల్లీ, అక్టోబర్ 07(రిపబ్లిక్ న్యూస్):
ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా ఇతర విపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను అప్రజాస్వామికమని ఆయన మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ మిగతాది 2లో...

రెండో దశతల్లికి వందనంకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

2 లక్షల మందికి స్థలాలపై భూసేకరణ పరిశీలన
భూమి, వద్దనుకున్న స్థలాల రద్దు అర్హులకు పునఃకేటాయింపు
45 రోజుల్లో నివేదిక ప్రధాని మోడీకిఅభినందన తీర్మానం
కేబినెట్ అంశాలను మీడియాకు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి, అక్టోబర్ 7(రిపబ్లిక్ న్యూస్):
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 12 అజెండా అంశాలకు ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం వెల్లడించింది. విద్య, వైద్యం, సంక్షేమం, గిరిజన సంక్షేమం, ఉన్నత విద్య, గృహ నిర్మాణం, ఉద్యానవన శాఖకు సంబంధించిన పలు ప్రతిపాదనలపై సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 202627 ఆర్థిక సంవత్సరానికి 'తల్లికి వందనం' పథకానికి రూ. 10,208 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మిగతాది 2లో...

డ్రగ్స్‌పై యుద్ధం



సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్
ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కార్యాచరణ
'ఆపరేషన్ చైతన్యం', 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాల విస్తరణకు ఆదేశం
డ్రగ్స్ నివారణపై సమన్వయం కోసం త్వరలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్
అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయి పర్యటనలు
గంజాయి రవాణాపై ఉక్కుపాదం, సరిహద్దుల్లో నిఘా పటిష్ఠం

అఖిలపక్ష సమావేశం కోరుతూ ఎస్ఈసీకి వైసీపీ లేఖ

సర్టిఫికెట్ల జారీలో జాప్యంపై విచారణ జరిపి, ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి
స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు పలు సూచనలు చేసిన వైసీపీ



అమరావతి, అక్టోబర్ 7(రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని వైసీపీ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను (ఎస్ఈసీ) కోరింది. మిగతాది 2లో...

మిగతా2లో...

వికసిత భారత్ లక్ష్యం సాధిద్దాం

(మొదటి పేజి తరువాయి)

సరిగ్గా పాతికేళ్ల క్రితం, 2001 అక్టోబర్ 7న నరేంద్ర మోదీ తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కేశూభాయ్ పటేల్ తర్వాత రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రత్యేకమైన రోజును కేవలం జ్ఞాపకాలకే పరిమితం చేయకుండా, దేశం కోసం కొత్త సంకల్పం తీసుకునే రోజుగా ఆయన మలిచారు. "ఈ రోజు కేవలం గతాన్ని స్మరించుకునేది మాత్రమే కాదు, మన సంకల్పంలో కొత్త శక్తిని నింపే రోజు. మనం ఏదైనా సాధించగలమనే వాగ్దానాన్ని పునరుద్ఘాటించే రోజు" అని మోదీ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో పాటు మరో ఐదు కీలక లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచారు. అవి:

1. ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్‌ను నిలపడం.
2. ఆత్మనిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి) సాధించడం.
3. భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా (గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్) తీర్చిదిద్దడం.
4. ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడం.
5. అంతరిక్షంలోకి మానవసహిత యాత్రను చేపట్టడం.

ప్రధాని మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రకటిస్తున్నప్పుడు, స్టేడియంలోని వేలాది మంది ప్రజలు "మనం సాధించగలం" అంటూ మిన్నంటేలా నినదించారు. ఈ ఉత్సాహం, ఆత్మవిశ్వాసం అసాధారణమైనవని ప్రధాని ప్రశంసించారు.

సంక్షోభాలను ఎదుర్కొని నిలిచాం

గతంలో సంక్షోభాలు తలెత్తినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యేదని, కానీ నేడు సంక్షోభ సమయాల్లో భారత్ చూపుతున్న పటిష్ఠత, స్థితిస్థాపకత గురించి ప్రపంచం చర్చించుకుంటోందని మోదీ అన్నారు. "ఒకప్పుడు దేశంలో విధానపరమైన స్తబ్ధత (పాలసీ పారాలిసిస్) గురించి చర్చ జరిగేది. నేడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్ గురించి మాట్లాడుకుంటున్నారు" అంటూ అప్పటి యూపీఏ-2 ప్రభుత్వాన్ని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు.

చిన్న లక్ష్యాలు పెట్టుకోవడం దేశ సామర్థ్యాన్ని తక్కువ చేయడమేనని, అందుకే భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాలన్నీ 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకేనని మోదీ స్పష్టం చేశారు.

సవాళ్ల నడుమ స్ఫూర్తి నింపే ప్రయత్నం

ప్రతిపక్షాల నుంచి విమర్శలు, నిరసనలు ఎదురవుతున్న తరుణంలో, ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణుల్లో, మద్దతుదారుల్లో మోదీ ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) విషయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ సాగుతున్న నిరసనలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆరోపణలు, యూజీసీ మార్గదర్శకాలపై వ్యతిరేకత వంటి సవాళ్లను ప్రభుత్వం ఎదుర్కొంటోన్న నేపథ్యంలో, ప్రధాని ప్రసంగం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ

(మొదటి పేజి తరువాయి)

ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రెపో రేటుతో పాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు 5.25 శాతానికి, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.75 శాతానికి చేరాయి.

పెరుగుతున్న ద్రవ్యోల్బణం

ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. దీంతో పలు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. భారత్‌లోనూ ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. జులైలో ఇది 4.45 శాతంగా ఉంది.

క్రూడ్ ధరల ప్రభావం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి. అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్ పెరగడం, క్రూడ్ ధరలు ఎగబాకడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడంతో రెపో రేటును యథాతథంగా ఉంచే అవకాశం తగ్గిందని ఆర్థిక నిపుణులు తెలిపారు.

ఫిబ్రవరి 2023 తర్వాత తొలిసారి రెపో రేటు పెరగొచ్చని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ద్రవ్యోల్బణం దాదాపు 5 శాతానికి చేరుతున్న నేపథ్యంలో రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలు ఉండొచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది.

ముందస్తు చర్య అవసరం

ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, మార్కెట్లలో మారుతున్న రిస్క్‌ల నేపథ్యంలో ముందస్తు చర్య తీసుకోవడం మంచిదని ఎస్‌బీఐ రీసెర్చ్ ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. ఎల్‌నినో ప్రభావం, అక్టోబర్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం కూడా రబీ పంటలపై ప్రభావం చూపే అవకాశం ఉందని వారు తెలిపారు.

రాష్ట్ర ప్రాజెక్టులపై చర్చ

(మొదటి పేజి తరువాయి)

కేంద్రమంత్రికి వివరించారు. జీహెచ్ హెచ్ ప్రారంభోత్సవానికి వచ్చి ఆ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న కేంద్రమంత్రికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఎయిడెడ్ ప్రాజెక్టుల్లో కేంద్ర, రాష్ట్ర వాటాలకు సంబంధించిన అంశంపైనా వారు చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'విజయవాడ ఉత్సవ్'కు రావాలంటూ నిర్మలను చంద్రబాబు ఆహ్వానించారు.రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు, నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ఈ సమావేశాలు జరగనున్నాయి.ఈ పర్యటనలో భాగంగా విశాఖ మెట్రో రైల్, బీచ్ కారిడార్ ప్రాజెక్టులకు అనుమతులు, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరవు పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు ప్రత్యేక నిధులు, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నిర్వహణకు కేంద్ర సహకారం వంటి అంశాలపై చంద్రబాబు విజ్ఞప్తి చేయనున్నారు. వీటితో పాటు గోదావరి వరద జలాల సద్వినియోగం, నదుల అనుసంధానంపై కూడా చర్చించనున్నారు.రేపు (అక్టోబర్ 8) మధ్యాహ్నం ఢిల్లీలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు కర్టెన్ రైజర్‌లో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్‌తో కలిసి చంద్రబాబు పాల్గొంటారు. పర్యటన ముగించుకుని రేపు రాత్రికి ఆయన తిరిగి అమరావతికి రానున్నారు. ఇదే సందర్భంగా, ప్రధాని మోదీ 25 ఏళ్లుగా నిరంతరాయంగా కార్యనిర్వాహక పదవుల్లో కొనసాగుతున్నందుకు చంద్రబాబు ఆయన నాయకత్వ పటిమను ప్రశంసించారు. స్పష్టమైన దార్శనికత, నిజాయతీ, క్రమశిక్షణే ఆయన విజయానికి కారణమని పేర్కొన్నారు.

పోరాటం ఆగదు

(మొదటి పేజి తరువాయి)

కుమార్ తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.బుధవారం ఢిల్లీలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో రాహుల్ గాంధీని నిర్బంధించిన అనంతరం, ఆయనను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, వారిని పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో పోలీసుల తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.

ఎన్నికల కమిషన్ (ఈసీ) ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ వర్గాల ఓటు హక్కును లక్ష్యంగా చేసుకుని విపక్షా పూరితంగా వ్యవహరిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "గతంలో ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో లబ్ధి పొందిన వారు, ఇప్పుడు ఏకంగా ఎన్నికల కమిషన్‌నే పావుగా వాడుకుంటున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు.అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలకు విపక్షాలు భయపడవని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

అఖిలపక్ష సమావేశం కోరుతూ ఎస్ఈసీకి వైసీపీ లేఖ

(మొదటి పేజి తరువాయి)

ఎన్నికల ప్రక్రియపై స్పష్టత ఇవ్వడంతో పాటు అభ్యర్థులు, ఓటర్లు, రాజకీయ పార్టీల ఆందోళనలను పరిష్కరించేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని పేర్కొంది. ఈ మేరకు వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు బుధవారం ఓ లేఖ రాశారు.రాష్ట్రవ్యాప్తంగా సర్వర్ల వైఫల్యం కారణంగా కుల, కమ్యూనిటీ, నో-డ్యూస్/ఎన్ఓసీ సర్టిఫికెట్ల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని అప్పిరెడ్డి తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై నిష్పక్షపాత విచారణ జరపాలని, ముఖ్యంగా గ్రామ, వార్డు సచివాలయాల (+ూఔు) ఉన్నతాధికారుల పాత్రపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సర్టిఫికెట్లను సకాలంలో జారీ చేసేలా జిల్లా అధికారులకు తక్షణ ఆదేశాలు ఇవ్వాలని కోరారు.వార్డుల పునర్విభజనను ఖరారు చేయడానికి ముందు రాష్ట్రవ్యాప్తంగా సమీక్షించి, అవసరమైన సవరణలు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో అధికార యంత్రాంగం దుర్వినియోగం, బెదిరింపులకు ఆస్కారం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ, స్వేచ్ఛాయుత వాతావరణం కోసం కేంద్ర సాయుధ బలగాలను మోహరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక మున్సిపల్ ఎన్నికల విషయానికొస్తే, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తయ్యాకే వార్డుల వారీగా తుది జాబితాలను సిద్ధం చేయాలని కోరారు.అఖిలపక్ష సమావేశంలో రిజర్వేషన్లు, సీట్ల రొటేషన్, ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల స్క్రూటినీ, మేయర్లు, ఛైర్‌పర్సన్‌ల ఎన్నిక విధానం, పోలింగ్ ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, అధికారుల తటస్థత, కౌంటింగ్ భద్రత, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం వంటి కీలక అంశాలపై స్పష్టత ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేసింది. సమావేశానికి ముందే ఎజెండాను పంపిణీ చేయాలని, చర్చల అనంతరం లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేయడం ద్వారా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరుగుతాయని లేఖలో పేర్కొన్నారు.

ఇద్దరు శాస్త్రవేత్తలకు కెమిస్ట్రీ నోబెల్

(మొదటి పేజి తరువాయి)

ఫ్రాన్స్‌లోని పారిస్-సడ్ విశ్వవిద్యాలయానికి చెందిన హెన్రీ బి. కగన్, జపాన్‌లోని టోక్యో యూనివర్సిటీ ఆఫ్ సైన్స్‌కు చెందిన కెన్సో సోయ్‌లకు ఈ గౌరవం దక్కింది. అసమాన సేంద్రియ సంశ్లేషణలో నాన్-లీనియర్ ఎఫెక్ట్స్, స్వీయ ఉత్ప్రేరణ వంటి కీలక ప్రక్రియలను ఆవిష్కరించినందుకు గాను వారిని ఈ పురస్కారం వరించినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది.ప్రకృతిలో అనేక అణువులు, ముఖ్యంగా మన శరీరంలోని అమైనో ఆమ్లాల వంటివి రెండు ప్రతిబింబ రూపాల్లో ఉంటాయి. అయితే, జీవరాశులు కేవలం ఒకే రూపాన్ని వినియోగించుకుంటాయి. ఈ రసాయన అసమానత లేదా 'హోమోకిరాలిటీ' ఎలా సాధ్యమవుతుందనేది శాస్త్రవేత్తలకు శతాబ్దాలుగా ఓ పెద్ద మిస్టరీ.

ఈ రహస్యాన్ని ఛేదించడంలో కగన్, సోయ్ చేసిన పరిశోధనలు కీలకపాత్ర పోషించాయి. ఒక రసాయన చర్యలో ఊహించిన దానికంటే ఎక్కువ స్థాయిలో ఒకే ప్రతిబింబ రూపాన్ని ఉత్పత్తి చేయవచ్చని హెన్రీ కగన్ తన పరిశోధనల ద్వారా నిరూపించారు.మరోవైపు కెన్సో సోయ్ స్వీయ ఉత్ప్రేరణ ప్రక్రియను అభివృద్ధి చేసి ఈ రంగంలో మరో ముందడుగు వేశారు. ఈ ప్రక్రియలో ఒక చర్య ద్వారా ఏర్పడిన ఉత్పత్తి, తనంతట తానే ఉత్ప్రేరకంగా పనిచేస్తూ అదే రకమైన అణువుల ఉత్పత్తిని వేగవంతం చేస్తుంది. దీనివల్ల అతి స్వల్ప అసమతుల్యతతో ప్రారంభమైనా, చివరికి దాదాపుగా ఒకే రూపానికి చెందిన అణువులు మాత్రమే ఏర్పడతాయి. ఈ ఆవిష్కరణలు అద్భుతమైనవని, శతాబ్దానికి పైగా ఉన్న రసాయన రహస్యాన్ని ఇది ఛేదించిందని నోబెల్ కమిటీ ఛైర్మన్ హైనర్ లింకే కొనియాడారు. కగన్, సోయ్‌ల పరిశోధనలు సైద్ధాంతికంగానే కాకుండా ఆచరణలో కూడా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

ఔషధాల తయారీ, సువాసనలు, పరిమళాలు, ఇతర రసాయన పదార్థాల ఉత్పత్తిలో అవసరమైన చర్యలను రూపొందించడానికి వీరి ఆవిష్కరణలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ పురస్కారం కింద ఇద్దరు శాస్త్రవేత్తలు 12 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ల ప్రైజ్ మనీని పంచుకుంటారు. డిసెంబర్ 10న స్టాక్‌హోమ్‌లో జరిగే కార్యక్రమంలో వీరికి పతకాలను ప్రదానం చేస్తారు.

డ్రగ్స్‌పై యుద్ధం

ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కార్యాచరణ

ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. డ్రగ్స్ నిర్మూలనపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లిలో జరిగిన మంత్రుల బృందం సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఈ సమావేశంలో తీర్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను డ్రగ్స్ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు బహుముఖ వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే 'ఈగల్ క్లబ్'లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 'ఆపరేషన్ చైతన్యం', విద్యాసంస్థల సమీపంలో 'సేఫ్ క్యాంపస్ జోన్', యువత కోసం 'డ్రగ్స్ వద్దు బ్రో' వంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో విద్యార్థులతో నెలకోసారి టౌన్ హాల్ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ నివారణపై ఇతర రాష్ట్రాలతో సమన్వయం కోసం త్వరలో విశాఖపట్నంలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్ నిర్వహించాలని, సింథటిక్ డ్రగ్స్ నియంత్రణలో పంజాబ్ పోలీసుల అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ఒడిశా నుంచి గంజాయి రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల్లో నిఘాను పటిష్ఠం చేశామని, డ్రోన్ల వినియోగాన్ని కూడా పెంచుతామని తెలిపారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు.

ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో పట్టుబడిన గంజాయి చాక్లెట్లు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చినట్లు గుర్తించామని, ఆయా రాష్ట్రాల అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తున్న 20 మెడికల్ షాపులను సీజ్ చేశామని, విజయవాడ, రాజమండ్రి నగరాల్లోని బ్లేడ్ బ్యాచ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. డ్రగ్స్ రవాణాను గుర్తించేందుకు 36 శిక్షణ పొందిన జాగిలాలను వినియోగిస్తున్నామని, రాపిడ్ డ్రగ్ డిటెక్షన్ కిట్లతో అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 192 మంది పాత నేరస్థులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యారాణి, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డా, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

జంతర్‌మంతర్ ఉద్రిక్తం

(మొదటి పేజి తరువాయి)

ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు జ్ఞానేశ్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడితే తనపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని, వాటిని తాను మెడల్స్ భావిస్తానని తెలిపారు. ఇప్పటి వరకు తనపై 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని, 100 మెడల్స్ సాధించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఈసీని కలుద్దామని 300 మంది వెళితే మాకు అనుమతి నిరాకరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదు. మా దృష్టిలో ఆయన చట్టబద్ధమైన అధికారి కాదు. దేశద్రోహులపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సీఈసీకి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సహా విపక్ష ఎంపీలు బస్సుల్లో జంతర్‌మంతర్‌కు బయలుదేరగా, వారిని అడ్డుకోవడానికి వందలాది మంది భద్రతా బలగాలు మోహరించాయి. ఈ క్రమంలో జంతర్‌మంతర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.దిల్లీ పోలీసుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఎంపీలతో ప్రవర్తించే తీరు ఇదేనా? ఎంపీలను కొడతారా? ఈడ్చి పడేస్తారా? ఈసీని కలుద్దామని ఎంపీలు అడగడం నేరమా?" అంటూ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, విపక్ష ఎంపీలను పోలీసులు అరెస్టు చేశారు. మల్లికార్జున ఖర్గేమంగళవారం ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి అనుమతి లేకుండానే ప్రవేశించారనే ఆరోపణలపై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలపై దిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ్య ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. 'మాపై ఎన్ని కేసులు పెట్టినా, ఎంతలా బెదిరించాలని చూసినా మేం భయపడేది లేదు. నవ్వుతూనే ముందుకెళ్తాం. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లాలనుకుంటున్నా పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని, వారు గూండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోతోందని మండిపడ్డారు. ఇదే అంశంపై స్పందించిన మరో కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా- శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం తమ ప్రజాస్వామ్య హక్కు అని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ని ప్రస్తావిస్తూ జంతర్ మంతర్ నిరసన ప్రదేశమైనప్పుడు అక్కడికి కూడా ఎంపీలను అనుమతించకపోతే ఎక్కడ ఆందోళన చేయాలని ప్రశ్నించారు. ఇక సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా కేంద్ర ప్రభుత్వంపైనా తమ పోరాటం కొనసాగుతుందని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా వ్యాఖ్యానించారు. వరుసగా రెండో రోజు ప్రతిపక్షాల ఆందోళనసర్ ప్రక్రియపై ప్రతిపక్షాల ఆందోళన వరుసగా రెండో రోజు కొనసాగింది. మంగళవారం రోజు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లిన ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. తర్వాత రాహుల్, ప్రియాంక గాంధీ సహా కొందరు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలో నిరసన కొనసాగించారు. దాదాపు 9 గంటల పాటు ఆందోళన తర్వాత పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇక బుధవారం మధ్యాహ్నం ఖర్గే నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చించారు. అనంతరం జంతర్ మంతర్‌వైపు ర్యాలీగా బయల్దేరారు. ఈ నేపథ్యంలోనే దిల్లీలోని జంతర్ మంతర్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనేది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది.

రెండో దశతల్లికి వందనంకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజి తరువాయి)

ఈ పథకం ద్వారా సుమారు 68.05 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం పేర్కొంది.సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు అందించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సవరించిన ఛార్జీల అమలుకు సంబంధించి ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.రాష్ట్రంలో విదేశీ ఉన్నత విద్యా సంస్థలు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల ఏర్పాటును ప్రోత్సహించే లిలి'ఆంధ్రప్రదేశ్ పాలసీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఫారిన్ హయ్యర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ప్రైవేట్ యూనివర్సిటీస్2026'లికు కేబినెట్ ఆమోదం తెలిపింది.విదేశీ విద్యా సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించడం, ఉన్నత విద్యా రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ విధానంలోని ప్రధాన అంశాలుగా ప్రభుత్వం పేర్కొంది. ప్రైవేట్ పాఠశాలల ఏర్పాటుకు సంబంధించిన నిబంధనల్లో మార్పులకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపినట్లు వెల్లడించింది.

విశాఖపట్నంలోని మరికవలసలో గిరిజన విద్యార్థుల కోసం 'కోచింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పోటీ పరీక్షలకు శిక్షణ అందించేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

ఆశా కార్యకర్తల కుటుంబాలకు గ్రాట్యుటీ

విధి నిర్వహణలో మరణించిన అర్హత కలిగిన ఆశా కార్యకర్తల కుటుంబాలకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు గ్రాట్యుటీ చెల్లించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్హత, చెల్లింపు విధానానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వం నిర్దేశించనుంది.

ఇళ్ల స్థలాలపై మంత్రుల కమిటీ

పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించేందుకు మంత్రులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే ఉన్న లేఅవుట్లలో ఖాళీగా ఉన్న ప్లాట్లు, లబ్ధిదారులు వినియోగించని లేదా వదిలివేసిన ప్లాట్లను కమిటీ పరిశీలించనుంది. నిబంధనలకు అనుగుణంగా అవసరమైన చోట్ల కేటాయింపుల పునఃసమీక్ష, అర్హులైన వారికి తిరిగి కేటాయింపు వంటి అంశాలను పరిశీలించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

ఇళ్ల స్థలాలు అవసరమని గుర్తించిన సుమారు 2 లక్షల మందికి భూమి సమీకరణ ద్వారా స్థలాలు కల్పించే అవకాశాలను కూడా కమిటీ పరిశీలించనుంది.

ఉద్యానవన శాఖకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ హార్టికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ూూూ×మీ) ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ.20.62 కోట్ల వ్యయం చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 72 నెలల కాలంలో ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు తెలిపింది.

**ప్రధాని మోదీపై అభినందన తీర్మాన

బాబు జగ్జీవన్‌రామ్ కాలనీకి కొత్త ట్రాన్స్‌ఫార్మర్

లోవోల్టేజీ, ఓవర్‌లోడ్ సమస్యలకు పరిష్కారం



ఎమ్మిగనూరు, అక్టోబర్, 7,(ప్రజా రిపబ్లిక్ న్యూస్):పట్టణంలోని 8వ వార్డు బాబు జగ్జీవన్‌రామ్ కాలనీలో నెలకొన్న లోవోల్టేజీ, ఓవర్‌లోడ్ సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి చొరవ చూపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు.లోవోల్టేజీ సమస్యను దృష్టిలో ఉంచుకుని కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న 8వ వార్డు యూనిటీ ఇన్‌చార్జి కదిరికోట షాలేము రాజు, పట్టణ విద్యుత్ శాఖ ఏఈ ప్రసన్న ఆంజనేయులు, ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోర్‌మెన్ నాయక్, లైన్‌మెన్లు, ప్రైవేటు ఉపాధ్యాయులు జి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్నికల సామాగ్రి సిద్ధం చేసుకోవాలి -అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 7)

కర్నూలు నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బందికి ఇప్పటికే విధులు కేటాయించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తిగా అవగాహన చేసుకుని, సమన్వయంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు.

ఎన్నికల ప్రక్రియలో భాగంగా హెల్ప్ డెస్క్‌లు, సీసీ కెమెరాల ఏర్పాటు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, ఎన్‌ఓసీ పత్రాల జారీ తదితర ప్రక్రియలను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్





కేంద్రాల వారీగా అవసరమైన ఎన్నికల సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

మేయర్ అభ్యర్థికి పింక్ రంగు బ్యాలెట్ పేపర్, కార్పొరేటర్ అభ్యర్థికి వైట్ రంగు బ్యాలెట్ పేపర్ వినియోగించనున్నట్లు కమిషనర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, బారికేడ్లు, భోజన సదుపాయాల ఏర్పాట్లకు సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ఎన్నికల సమయంలో ఎదురయ్యే సున్నితమైన అంశాలను సమర్థవంతంగా పరిష్కరించాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఇన్‌చార్జ్ డీసీపీ శబ్నం శాస్త్రి, అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్, ఏసీపీ నాగరాజు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, ఆర్వోలు వాజిద్, క్రిస్టోఫర్, మంజూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ధ్రువపత్రాల జారీలో జాప్యం ఎందుకు?

స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అడ్డుకునేందుకు కుట్ర జరుగుతోందని ఎస్.వి. మోహన్‌రెడ్డి ఆరోపణ

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 7)

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్‌ఓసీలు జారీ చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ఆ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను బరిలోకి దింపుతామని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో అధికార కూటమి తమ పార్టీ అభ్యర్థులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని మోహన్‌రెడ్డి ఆరోపించారు.మండల రెవెన్యూ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల పరిధిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు అవసరమైన ధ్రువపత్రాలు, ఎన్‌ఓసీలు సకాలంలో అందడం లేదని ఆయన పేర్కొన్నారు. నామినేషన్ల దాఖలుకు సమయం తక్కువగా





ఉన్నప్పటికీ ధ్రువపత్రాల జారీలో జాప్యం చేయడం వల్ల అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు హామీలను ఇచ్చినా వాటి అమలులో విఫలమైందని మోహన్‌రెడ్డి విమర్శించారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా ఎదుర్కోలేక అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను సాంకేతిక కారణాలతో తిరస్కరించే పరిస్థితులు తలెత్తకుండా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అన్ని పార్టీల అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించాలని, ధ్రువపత్రాలు, ఎన్‌ఓసీలను సకాలంలో జారీ చేయాలని డిమాండ్ చేశారు.అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే వైఎస్సార్‌సీపీ తరఫున న్యాయపోరాటానికి సిద్ధమవుతామని ఎస్.వి. మోహన్‌రెడ్డి హెచ్చరించారు.

పబ్లిక్ లిటిగేషన్ పాలసీపై మంత్రి వర్గ ఉపసంఘం భేటి

త్వరలో పాలసీ ముసాయిదా రూపకల్పన - న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి, అక్టోబరు 07(రిపబ్లిక్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా వ్యాజ్య విధానం (ఏపీ స్టేట్ పబ్లిక్ లిటిగేషన్ పాలసీ) విధివిధానాల ఖరారు కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం బుధవారం భేటీ అయింది. వెలగపూడి సచివాలయం లో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యక్షంగా, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. మంత్రివర్గ ఉప సంఘం న్యాయ శాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. లిటిగేషన్ పాలసీపై గతంలో నిర్వహించిన మంత్రివర్గ ఉప సంఘం సమావేశ లలో సమీక్షించి, చేసిన సూచనల మేరకు న్యాయ శాఖకు చెందిన అధికారులు ఇతర రాష్ట్రాల్లో అమలుకు సంబంధించిన విధానాలను ఉప సంఘం దృష్టికి తీసుకువెళ్లారు.పబ్లిక్ లిటిగేషన్ పాలసీ అమల్లో ఉన్న ఇతర రాష్ట్రాలలో పర్యటించి అక్కడ అమలవుతున్న పబ్లిక్ లిటిగేషన్ పాలసీ కి సంబంధించిన పూర్తి వివరాలను మంత్రులకు న్యాయశాఖ సెక్రటరీ ప్రతిభా దేవి వివరించారు.ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ న్యాయ శాఖలో అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, సకాలంలో ప్రభావవంతమైన వివాద పరిష్కారాన్ని నిర్ధారించడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార ఫోరంలు ఏర్పాటు చేయడం, పారదర్శకత, జవాబుదారీతనంకు అనుగుణంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా వ్యాజ్య విధానం"ను త్వరలోనే రూపొందిస్తామని వెల్లడించారు. న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ కోర్ట్ కేసుల పరిష్కారం పై ప్రత్యేకంగా దృష్టి సారించడమే కాకుండా, అమలు కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ కమిటీలు, నోడల్ అధికారులు,ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటుకు సంబంధించి దృష్టి సారించాలని న్యాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో న్యాయశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

22ఏ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

15 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ డా. ఏ.సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 7)

22ఏ భూములకు సంబంధించి 15 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22ఏకు సంబంధించిన పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. 22ఏ ప్రొసీడింగ్స్ జారీ చేసిన కేసుల్లో మ్యుటేషన్ ప్రక్రియ ఆన్‌లైన్‌లో పూర్తయిందా లేదా అనే అంశాన్ని ప్రతి కేసు వారీగా పరిశీలించాలని ఆదేశించారు.

ఫేజ్6 పనులు డిసెంబర్ నాటికి పూర్తి

రీసర్వేకు సంబంధించి ఫేజ్4లో తహసీల్దార్ల లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను, ఫేజ్5లో వీఆర్ఓల లాగిన్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫేజ్6లో 44 గ్రామాల్లో కొనసాగుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

హౌస్‌సైట్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

హౌస్‌సైట్లకు సంబంధించి పలు మండలాల్లో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కల్లూరు, ఎమ్మిగనూరు అర్బన్, ఆదోని అర్బన్, కర్నూలు అర్బన్ ప్రాంతాల్లో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్నందున వాటిని త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.





జిల్లాలో అర్హులైన హౌస్‌సైట్ లబ్ధిదారుల సంఖ్య, ఇప్పటికే స్థలాలు పొందిన వారు, ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉన్న వారు, నిర్మాణాలు ప్రారంభించిన వారు, నిర్మాణాలు పూర్తిచేసిన వారి వివరాలను స్పష్టంగా సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగా ఎంతమందికి స్థలాలు కేటాయించాల్సి ఉంది, ఇందుకోసం ఎంత భూమి అవసరమవుతుందనే అంశంపై కూడా ఖచ్చితమైన లెక్కలు రూపొందించాలని ఆదేశించారు.

శుక్రవారం లోగా ఈఆఫీస్ ప్రక్రియ పూర్తి చేయాలి

ఈఆఫీస్ ప్రక్రియను పూర్తిచేయాలని పలుమార్లు సూచించినప్పటికీ ఇంకా పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి మెయిల్ ఐడీల సృష్టి, సిబ్బంది మ్యాపింగ్, డిజిటల్ కీ కోసం దరఖాస్తు తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలు ఉంటే ఎన్‌ఐసీ సిబ్బందితో సమన్వయం చేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. డిజిటల్ కీ కోసం వేచి ఉండకుండా ముందుగా మెయిల్ ఐడీల సృష్టి, అవసరమైన మ్యాపింగ్ వంటి ప్రక్రియలను పూర్తిచేయాలని తెలిపారు. ఈఆఫీస్‌కు సంబంధించిన మొత్తం పెండింగ్ ప్రక్రియను శుక్రవారం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

22ఏ కేసుల్లో పిటిషనర్‌తో మాట్లాడాలి

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ 22ఏ భూముల కేసుల పరిష్కారంలో పారదర్శకత, బాధ్యతాయుతమైన నిర్ణయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్డీఓలను ఆదేశించారు. ప్రతి 22ఏ కేసును ఈఆఫీస్‌లో ప్రాసెస్ చేసి, ఆమోదం లేదా తిరస్కరణకు ముందు సంబంధిత పిటిషనర్‌తో తప్పనిసరిగా మాట్లాడాలని సూచించారు.ప్రస్తుతం వారానికి సగటున 30 నుంచి 50 వరకు 22ఏ కేసులను పరిష్కరించే అవకాశం ఉన్నందున, ప్రతిరోజూ పరిష్కరించే ప్రతి కేసులోనూ పిటిషనర్‌తో మాట్లాడాలని తెలిపారు. దరఖాస్తును ఆమోదించినా, తిరస్కరించినా అందుకు సంబంధించిన కారణాలను పిటిషనర్‌కు స్పష్టంగా తెలియజేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.సమావేశంలో డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఆదోని ఆర్డీఓ అరుణదేవి, కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్, సర్వే ఏడీ మురళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సునీత, అనురాధ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియంవద, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

బిక్షాటన చేస్తూ వీఆర్ఏల నిరసన

22వ రోజు కొనసాగించిన నిరవధిక సమ్మె



బండి ఆత్మకూరు, అక్టోబర్ 7 ,(రిపబ్లిక్ న్యూస్):- డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏలు వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నారు. నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం బండి ఆత్మకూరు మండలంలోని వీఆర్ఏలు 22వ రోజు గ్రామంలోని వీధుల వెంట భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే తమకు బిక్షాటనే శరణ్యమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి వీఆర్ఏలకు కనీసం ఒక రూపాయి వేతనం కూడా పెంచలేదని దుయ్యబట్టారు. ప్రస్తుతం అందిస్తున్న చాలీచాలని వేతనంతోనే కుటుంబాలను నెట్టుకొస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న ఖర్చులతో వచ్చే అరకొర కొరవేతనముతో జీవనం దుర్భరంగా మారిందని వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు విన్నవించారు. లేకపోతే నిరవధిక సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు రామసుబ్బయ్య, శేషు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

వర్మి కంపోస్ట్ తయారు చేసి ఆదాయం పెంచాలి

- డిఎల్డిఓ అన్వర్ బేగం



బండి ఆత్మకూరు, అక్టోబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):- సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా వర్మి కంపోస్ట్ ఎరువులు తయారుచేసి గ్రామ పంచాయతీల ఆదాయం పెంచే విధంగా పంచాయతీ సెక్రెటరీలు చర్యలు తీసుకోవాలని డి ఎల్ డి ఓ అన్వర్ బేగం ఆదేశించారు. బుధవారం మండల కేంద్రం బండి ఆత్మకూరులోని గ్రామ సచివాలయంలో వెలుగోడు, బండి ఆత్మకూరు మండలాలకు చెందిన పంచాయతీ సెక్రెటరీలతో డి ఎల్ డి ఓ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో గాయత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో నిర్మించిన ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు పూర్తిగా నిరుపయోగంగా మారాయన్నారు. ప్రతి గ్రామంలో వీటిని వాడుకలోకి తెచ్చి ప్రతి ఒక పంచాయతీ సెక్రెటరీ వానపాములతో చెత్త నుంచి ఎరువులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోని వాటిని పంచాయతీలకు సుస్థిర ఆదాయ వనరులుగా మార్చాలని తెలిపారు. ఈ క్రమంలో బండి ఆత్మకూరు లోని పారిశుద్ధ్య కార్మికులు గత పది నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని డి ఎల్ డి వో దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆమె స్థానిక పంచాయతీ సెక్రెటరీ వివరాలడగా పంచాయతీలో నిధులు లేకపోవడంతోనే వేతనాలు చెల్లించలేదని తెలిపారు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ పారిశుధ్య కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు. నిధులు లేకపోతే గ్రామపంచాయతీకి రావలసిన ఇంటి పన్నులు కులాయి పన్నులు వసూలు చేసి పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. అలాగే దసరా ధమాకా పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెత్త వాహనానికి ప్రజలు చెత్త అమ్ముకునే విధంగా తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది

చిప్పగిరి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం

చిప్పగిరి, అక్టోబర్, 7,(రిపబ్లిక్ న్యూస్) రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చిప్పిగిరి మండల కన్వీనర్ కొండకు పురుషోత్తం తెలిపారు ,బుధవారం బెల్దోన గ్రామం నందు పప్పు సెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం మండల కన్వీనర్ కొండా పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగింది, కన్వీనర్ మాట్లాడుతూ ఆలూరు ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని, రైతులకు కూటమి ప్రభుత్వం 35%



రాయితీతో నాన్యమైన శనగ విత్తనాలు అందిస్తుందని, రైతులపై పెట్టుబడి భారం తగ్గించి సాగును మరింత లాభదాయకంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రైతన్నలకు ప్రతి అడుగులో అండగా నిలుస్తూ, వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటేష్, కరివేముల గోవిందు, మండల జనరల్ సెక్రెటరీ అనిల్ కుమార్, ముద్దప్ప, వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కడప ఉర్సు ఉత్సవాలకు మంత్రి ఫరూక్ కు ఆహ్వానం



అమరావతి,అక్టోబరు 07(రిపబ్లిక్ న్యూస్) :
కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలకు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను దర్గా ప్రతినిధులు ఆహ్వానించారు. బుధవారం వెలగపూడి సచివాలయం లోని మూడవ బ్లాక్ లో ఉన్న మంత్రి పేషీ కార్యాలయంలో మంత్రికి దర్గా ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈనెల 24 నుంచి 29 వరకూ జరిగే ఉత్సవాలకు హాజరు కావాలని కోరారు. ఉర్సు ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి మంత్రి ఫరూక్ ఆరా తీశారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్ని ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని ప్రతినిధుల బృందానికి మంత్రి ఫరూక్ సూచించారు.

న్యాయవాదుల రక్షణకు, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం - మంత్రి ఫరూక్ స్పష్టీకరణ



అమరావతి,అక్టోబరు 07(రిపబ్లిక్ న్యూస్) :రాష్ట్రంలోని న్యాయవాదుల రక్షణకు, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయం మూడవ బ్లాక్ లోని పేషీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ ను పశ్చిమ గోదావరి జిల్లా బార్ ఫెడరేషన్, ఒంగోలు బార్ అసోసియేషన్, హిందూ లాయర్స్ ఫోరం మరియు ఇతర లాయర్ల బృందాల సభ్యులు కలిశారు. న్యాయవాదుల రక్షణ బిల్లు, న్యాయమిత్ర, అడ్వొకేట్ వెల్ఫేర్ ఫండ్, హెల్త్ కార్డులు తదితర పథకాలను అమలు చేయాలని మంత్రికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల రక్షణ బిల్లు-2026(ఏపీ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్ -2026)ను రూపొందించడానికి కూటమి ప్రభుత్వం ఇదివరకే కార్యాచరణ చర్యలకు ఉపక్రమించిన విషయాన్ని గుర్తు చేశారు. ముసాయిదాను వీలైనంత త్వరగా తయారు చేసే దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. త్వరలో ముసాయిదా బిల్లు ఆమోదం కోసం మంత్రి మండలి సమావేశం ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని మంత్రి ఫరూక్ న్యాయవాదుల బృందంతో చెప్పారు. న్యాయవాదుల సంక్షేమానికి, రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు ప్రకారం మొత్తం రూ. 46.92 కోట్లు ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు.

మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రత

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సుష్మిత





నంద్యాల క్రైం, అక్టోబర్ 7, (రిపబ్లిక్ న్యూస్): రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సుస్మిత ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 11 గంటల నుంచి నంద్యాల మున్సిపల్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను నంద్యాల ఏఎస్పీ సుస్మిత క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. నంద్యాల మున్సిపల్ కమిషనర్‌తో పాటు పట్టణంలోని 1 టౌన్, 2 టౌన్, 3 టౌన్, తాలూకా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను అధికారులతోపాటు పరిశీలించి, ఎన్నికల నిర్వహణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఓటర్ల రాకపోకలకు సంబంధించిన పరిస్థితులు తదితర అంశాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అనుకూల వాతావరణం కల్పించాలని పోలీసు అధికారులకు ఏఎస్పీ సూచించినట్లు సమాచారం. అలాగే సమస్యాత్మక ప్రాంతాలు, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అవసరమైన అదనపు భద్రతా చర్యలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఏఎస్పీ సుష్మిత సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిశీలనలో ఆయా పోలీస్ స్టేషన్ల సీఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అంతరిక్ష విజ్ఞానాన్ని అధ్యయనం చేసి సృజనాత్మక ఆవిష్కరణలకు విద్యార్థులు బాటలు వేయాలి

ప్రయోగాత్మక అభ్యసనం, పరిశోధనా దృక్పథంతో భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలి

అంతరిక్ష సాంకేతికతతో ప్రజలు, రైతులకు విస్తృత ప్రయోజనాలు

జిల్లాలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







నంద్యాల బ్యూరో, అక్టోబరు 07 (రిపబ్లిక్ న్యూస్)
అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించుకొని, ప్రయోగాత్మక అభ్యసనం, పరిశోధనా దృక్పథంతో విద్యార్థులు భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎన్.వి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఇస్రో శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, 'రాకెట్ రివల్యూషన్' థీమ్‌తో అక్టోబరు 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా నంద్యాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఇస్రో ఎంపిక చేసిన ఆరు కార్యక్రమ వేదికల్లో నంద్యాల కూడా చోటు దక్కించుకోవడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు నిశ్శబ్దంగా, నిరంతర కృషితో దేశ అంతరిక్ష రంగంలో విశేష పురోగతిని సాధిస్తూ దేశాభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. విద్యార్థులు చదువును తరగతి గదులకే పరిమితం చేయకుండా ప్రయోగాలు, ప్రాక్టికల్స్, పరిశీలన, అన్వేషణ ద్వారా జ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి అంతరిక్ష శాస్త్రవేత్తలుగా ఎదిగి కమ్యూనికేషన్ వ్యవస్థలు, కృత్రిమ మేధస్సు రోబోటిక్స్, అధునాతన రాకెట్ సాంకేతికతలను అభివృద్ధి చేసే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, నిరంతర శ్రమను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతరిక్ష సాంకేతికత సామాన్య ప్రజల జీవన విధానంలోనూ కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ వివరించారు. వాతావరణ పరిస్థితుల అంచనా, తుఫానులు, వరదలపై ముందస్తు హెచ్చరికలు, కమ్యూనికేషన్ వ్యవస్థలతో పాటు వ్యవసాయ రంగంలో నేల తేమ, పంటల పరిస్థితి, సాగుకు సంబంధించిన సమాచారాన్ని అందించడంలో అంతరిక్ష సాంకేతికత ఎంతో ఉపయోగపడుతోందన్నారు. భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు క్రమశిక్షణతో నిరంతరం శ్రమించాలని కలెక్టర్ ఉద్బోధించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన వివిధ పాఠశాలల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మెమెంటోలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో షార్ ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శంకరన్, ఇస్రో సీనియర్ సైంటిస్ట్ టి. శ్రీనివాసరెడ్డి, సైంటిస్ట్ ఆదిత్య తదితర ఇస్రో శాస్త్రవేత్తలు, ఎస్.వి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కౌశలం పోర్టల్ జాబ్ మేళాలో 147 మంది యువతకు ఉద్యోగాలు

578 మంది అభ్యర్థులు హాజరు.. ఎంపికైన వారికి ఆఫర్ లెటర్లు అందజేత





నంద్యాల బ్యూరో, అక్టోబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)
కౌశలం పోర్టల్‌లో నమోదు చేసుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశాల మేరకు నంద్యాల కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్. హాల్‌లో బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 578 మంది అభ్యర్థులు పాల్గొనగా, 147 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు అధికారులు ఈ సందర్భంగా ఆఫర్ లెటర్లను అందజేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా అపోలో టైర్స్ లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్ లిమిటెడ్,హెచ్‌ఆర్ సర్వీసెస్ సంస్థలకు చెందిన హెచ్‌ఆర్ ప్రతినిధులు జాబ్ మేళాకు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను చేరువ చేయడంతో పాటు, వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు అధికారి లలిత బాయి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ జి ఎస్ డబ్ల్యు జిల్లా కోఆర్డినేటర్ ఖాదర్ బాషా, ఎమ్మెస్ జీవో యూఎస్ డబ్ల్యు ఓలు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చర్యలు

22ఏ, ఇనాం పట్టా, మ్యుటేషన్, సర్వే సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి







నంద్యాల బ్యూరో, అక్టోబరు 07 (రిపబ్లిక్ న్యూస్)
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు పునరావృతం కాకుండా, క్షేత్రస్థాయిలోనే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, సబ్ కలెక్టర్ మనీషా, డీఆర్వో రామునాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రియాంక, డోన్, ఆత్మకూరు, బనగానపల్లె ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును బాధ్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా జాప్యానికి తావులేకుండా స్పష్టమైన, శాశ్వత పరిష్కారం చూపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 22ఏ, డాటెడ్ ల్యాండ్స్, ఇనాం పట్టాలు, మ్యుటేషన్లు, సర్వే సర్టిఫికెట్లు తదితర అంశాల్లో దరఖాస్తుదారులకు సకాలంలో పరిష్కారం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలను కేవలం పైస్థాయి కార్యాలయాలకు ఫైళ్లు పంపించడంతో పరిష్కరించినట్లు భావించరాదని, ప్రతి దరఖాస్తును లోతుగా పరిశీలించి, తమ పరిధిలో పరిష్కరించగల అంశాలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తుది నిర్ణయం ఉన్నతాధికారుల పరిధిలో ఉన్న సందర్భాల్లో సంబంధిత ఫైళ్లను ఎలాంటి జాప్యం లేకుండా పైస్థాయికి పంపాలని ఆదేశించారు. సర్వే పూర్తయిన అనంతరం సర్వే సర్టిఫికెట్లు జారీ చేయడంలో జాప్యం లేకుండా తహసీల్దార్లు, మండల సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మండల సర్వేయర్లు సమర్పించిన సర్వే నివేదికలను తహసీల్దార్లు పరిశీలించి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్య కోసం పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత తహసీల్దార్లు, మండల సర్వేయర్లు దరఖాస్తుదారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కార స్థితిని తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించిన కేసులపై కూడా ప్రజల సంతృప్తిని నిర్ధారించే విధంగా ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని సూచించారు. జూపాడు బంగ్లా, పాములపాడు, మిడ్తూరు తదితర మండలాల్లో రెవెన్యూ సంబంధిత దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. జూపాడు బంగ్లాలో వచ్చిన అధిక సంఖ్యలో దరఖాస్తులను మండలాల వారీగా సమీక్షించి, ప్రతి దరఖాస్తుకు సంబంధించి స్పష్టమైన స్థితిగతులను నమోదు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు నిష్పక్షపాతంగా, నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని, ఎలాంటి అనవసర ప్రభావాలకు లోనుకాకుండా ప్రజలకు న్యాయబద్ధమైన సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూడా అధికారులు పూర్తిగా తటస్థంగా వ్యవహరించాలని సూచించారు.

22ఏ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

22ఏకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను తహసీల్దార్లు, ఆర్డీఓలు సమన్వయంతో సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఎల్‌ఏ గడువు పూర్తయ్యే వరకు వేచి ఉండకుండా, సాధ్యమైనంత త్వరగా పరిశీలన పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇనాం పట్టా దరఖాస్తులపై సమీక్ష

ప్రతి మండలంలోని ఇనాం పట్టా దరఖాస్తుల సంఖ్య, వాటి ప్రస్తుత స్థితిపై తహసీల్దార్లు, వీఆర్వోల నుంచి స్పష్టమైన నివేదికలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో ఇనాం పట్టా, 22ఏ వంటి సాధారణంగా పరిష్కరించగల అంశాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

క్యాస్ట్ సర్టిఫికెట్లు, నో డ్యూస్ సర్టిఫికెట్ల జారీపై స్పష్టమైన ఆదేశాలు

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అవసరమైన క్యాస్ట్ సర్టిఫికెట్లను నిబంధనల ప్రకారం సత్వరమే జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే శాశ్వత ధ్రువీకరణ పత్రం ఉన్న వారికి సంబంధిత వివరాల ఆధారంగా ప్రక్రియను సులభతరం చేయాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను వెంటనే పరిశీలించి సర్టిఫికెట్లు జారీ చేయాలని సూచించారు. నో డ్యూస్ సర్టిఫికెట్లకు సంబంధించి అవసరమైన పన్ను వివరాలు ఆన్‌లైన్‌లో ప్రతిబింబించేలా వీఆర్వోలు, తహసీల్దార్లు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

పెండింగ్ ఫైళ్లపై ప్రతిరోజూ పర్యవేక్షణ

పెండింగ్ దరఖాస్తులపై అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రతి ఫైల్ ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉందో గుర్తించి వెంటనే తదుపరి స్థాయికి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన రెవెన్యూ సేవలు అందించడం అధికారుల ప్రాథమిక బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ, తహసీల్దార్లకు కేటాయించిన రెవెన్యూ అంశాల పురోగతిని సమీక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూ సమస్యలు, సర్వే, మ్యుటేషన్, 22ఏ, ఇనాం పట్టాలు, కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు తదితర అంశాల్లో నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించి, పీజీఆర్ఎస్ దరఖాస్తులు పునరావృతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

పట్టణ సి ఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన

అపుస్మా అధ్యక్షులు అమీర్ బాషా



ఆళ్లగడ్డ అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ టౌన్ సి ఐ గా రాము బాధ్యతలుగా స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు మరియు ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ బాషా సి ఐ ని మర్యాద పూర్వకంగా కలిశారు టౌన్ పోలీస్ స్టేషన్ లో సి ఐ ని శాలువా పూలదండ తో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

చెత్తబుట్టలో మృత శిశువు లభ్యం



ఆళ్లగడ్డ అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ పట్టణం లోని స్థానిక ప్రజ్ఞ కళాశాల సమీపంలోని చెత్తబుట్టలో అప్పుడే జన్మించి మరణించిన మృత శిశువు లభ్యమైంది. వీధి కుక్కలు శిశువు దేహాన్ని తినే ప్రయత్నం చేయడంతో గమనించిన పారిశుద్ధ్య కార్మికులు వెంటనే చెత్తబుట్టలో నుంచి మృత శిశువు ను బయటికి తీసి తమ దగ్గర ఉంచుకోవడం జరిగింది. మరణించక ముందే చెత్తబుట్టలో వేశారా లేదా మరణించాక వేశారాఅన్నది వివరాలు తెలియలేదు.విషయం తెలిసిన వెంటనే పట్టణ సి ఐ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

మహిళల భద్రత - మనందరి బాధ్యత

చిప్పగిరి ఎస్సై సి.వెంకట నరసింహులు



చిప్పగిరి, అక్టోబర్, 7,(రిపబ్లిక్ న్యూస్) మహిళల భద్రత మనందరి బాధ్యత అని చిప్పగిరి ఎస్సై సి.వెంకట నరసింహులు తెలిపారు ,బుధవారం చిప్పగిరి నందు మహిళా రక్షక్ కార్యక్రమం నిర్వహించారు, ఎస్సై మాట్లాడుతూ మహిళలకు ఏదైనా ఆపద వస్తే 112 కు సమాచారం ఇవ్వాలని, సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలని, బాల్య వివాహాలు జరపరాదని, అవసరమైతే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్సీపీ కార్యకర్త వ్యాఖ్యలు సరికాదు



గుత్తి అక్టోబర్ 07(రిపబ్లిక్ న్యూస్)

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై పామిడికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావని టీడీపీ సీనియర్ నాయకుడు కుప్పల నాగరాజు అన్నారు. బుధవారం గుత్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గుత్తి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల అభివృద్ధి తదితర పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే జయరాం చొరవతో చేపడుతున్నట్లు నాగరాజు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎమ్మెల్యేపై రాజకీయ విమర్శలు చేయడం తగదన్నారు.ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసు శాఖను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన ఆళ్లగడ్డ -మన అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





ఆళ్లగడ్డ అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ అభివృద్ధే లక్ష్యంగా.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో 'మన ఆళ్లగడ్డ – మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ తాలూకా సిరివెళ్ల మండలం, పచ్చర్ల గ్రామంలో ప్రత్యేక ముఖాముఖి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి సోషల్ మీడియా పాలసీకి అనుగుణంగా జరిగిన ఈ సమావేశంలో ప్రజల సమస్యలపై సోషల్ మీడియా వేదికగా సానుకూల దృక్పథంతో ఎలా స్పందించాలి, ఇన్ఫ్లుయెన్సర్ల బాధ్యతలు ఏమిటనే అంశాలపై విస్తృతంగా చర్చించాం. ఇది కేవలం ఆరంభం మాత్రమే. రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని ఫాలో-అప్ మీటింగ్స్ ఉంటాయి. మన ఆళ్లగడ్డ ప్రగతిని ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల పాత్ర ఎంతో కీలకఒ అన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.

పాములపాడు శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్‌లో ఓపెన్ టెన్త్,

ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

:-ఆర్ఎస్ఆర్.గోపాల్ (కరస్పాండెంట్)



పాములపాడు అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్) ఆధ్వర్యంలో ఓపెన్ 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరేందుకు ప్రవేశాలు ప్రారంభమయ్యాయని, కనుక ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని పాములపాడులోని, శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కరెస్పాండెంట్ & యజమాన్యం ఆర్ ఎస్ ఆర్.గోపాల్ విలేకరుల సమావేశంలో తెలిపింది.ఈ సందర్భంగా శ్రీ వివేకానంద విద్యాహ్యా విహార్ హై స్కూల్ కారస్పాండెంట్ ఆర్ఎస్ఆర్. గోపాల్ మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసిన వారికి, క్రమబద్ధమైన విద్య నభ్యసించలేకపోయిన వారికి ఇది ఒక సువర్ణ అవకాశమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఓపెన్ 10వ తరగతికిఎలాంటి పూర్వ విద్యా అర్హత లేకపోయినా ప్రవేశం పొందవచ్చని తెలిపారు వయోపరిమితి 14 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా అర్హులేనని పేర్కొన్నారు ఓపెన్ ఇంటర్మీడియట్ ప్రవేశానికి 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు అని అన్నారు.గ్రూపులు సిఈసి మరియు హెచ్ఈసి గ్రూపులలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోచ్చని వెల్లడించారు.ఉన్నత చదువులకు, ఉద్యోగ అవకాశాలకు ఈ కోర్సులు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాములపాడు లోని, తహసిల్దార్ కార్యాలయం రాస్తాలో ఉన్న శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ నందు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 9392115035 నెంబర్ కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు అన్నారు.

గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

పల్లె పండుగ కింద గ్రామాల్లో అభివృద్ధి పనులు -మరో 14 ప్రాంతాల్లో కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజా అవసరాల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టాలి -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి







నంద్యాల బ్యూరో, అక్టోబరు 07 (రిపబ్లిక్ న్యూస్)

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల నుంచి అందిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ మండలం జంబులదిన్నె గ్రామంలో ముస్లిం, ఎస్సీ స్మశాన వాటికలకు వెళ్లే మార్గంలో చిన్న ఏరుపై రూ.60 లక్షలతో నిర్మించిన కల్వర్టును, కోటకందుకూరు గ్రామంలో రూ.40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజతో పాటు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జంబులదిన్నె గ్రామంలోని ముస్లిం, ఎస్సీ స్మశాన వాటికలకు వెళ్లే మార్గంలో చిన్న ఏరు దాటేందుకు సౌకర్యం లేక మృతదేహాలను నీటిలో నుంచి తీసుకెళ్లాల్సి వస్తున్న పరిస్థితికి సంబంధించిన ఫొటోను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తన దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి రూ.60 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం ఆ నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఇదే తరహా సమస్యలు ఉన్న మరో 14 ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో కల్వర్టుల నిర్మాణానికి నిధులు కేటాయించామని, పనులను వేగవంతంగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జంబులదిన్నె గ్రామంలో పల్లె పండుగ 1.0, 2.0 కింద ఇప్పటికే రూ.70 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేపట్టగా, పల్లె పండుగ 3.0 కింద మరో రూ.20 లక్షల పనులకు నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన తాగునీరు, రహదారులు, పాఠశాలల ప్రహరీ గోడలు తదితర సామూహిక అవసరాలకు సంబంధించిన వినతులను కూడా ప్రాధాన్యతతో పరిశీలించి, అవసరమైన నిధులు సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్థులు తమ ప్రాంతానికి అవసరమైన ఇతర అభివృద్ధి పనులను అధికారుల దృష్టికి తీసుకువస్తే, వాటికి అంచనాలు రూపొందించి నిబంధనల మేరకు దశలవారీగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కోటకందుకూరు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పల్లె పండుగ 1.0, 2.0 కింద కోటకందుకూరు గ్రామానికి ఇప్పటికే రూ.50 లక్షలు మంజూరు చేయగా, పల్లె పండుగ 3.0 కింద సీసీ రోడ్డు నిర్మాణానికి తాజాగా రూ.40 లక్షలు కేటాయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సూచించిన మేరకు గ్రామంలో అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అంచనాలు సిద్ధం చేయాలని, తదనుగుణంగా నిధుల మంజూరుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మించిన మౌలిక వసతులను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు, వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, జంబులదిన్నె గ్రామంలో పల్లె పండుగ 1, 2, 3 విడతల కింద దాదాపు రూ.95 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మృతదేహాన్ని నీటిలో నుంచి తీసుకెళ్లాల్సిన పరిస్థితికి సంబంధించిన ఫొటోను చూసిన వెంటనే స్పందించి కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జంబులదిన్నె గ్రామంతో పాటు ఎస్సీ కాలనీ సహా ఇలాంటి సమస్యలు ఉన్న మొత్తం 14 ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే కందుకూరు రహదారి అధ్వానంగా ఉన్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రా+సా కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతి సమస్యను ఓపికగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ నిరంతరం ఫాలోఅప్ చేసి, అవసరమైన నిధులు కేటాయించి పనులు పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దసరా, దేవరగట్టు బన్నీ ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక నిఘా

అక్రమ మద్యం రవాణాపై కఠిన చర్యలు .. స్థానిక ఎన్నికల వేళ పొరుగు రాష్ట్రాల మద్యం జిల్లాలోకి రాకుండా అడ్డుకోవాలి

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 7)

దసరా పండుగ, ఆలూరు దేవరగట్టు బన్నీ ఉత్సవాలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో నాటు సారా తయారీ, అక్రమ మద్యం రవాణా, నకిలీ మద్యం ప్రవేశాన్ని అడ్డుకునేందుకు కఠిన చర్యలు చేపట్టాలని కర్నూలు జిల్లా మద్యనిషేధ, ఎక్సైజ్ శాఖ ఉప కమిషనర్ పి. శ్రీదేవి అధికారులను ఆదేశించారు. తన కార్యాలయంలో కర్నూలు, నంద్యాల జిల్లాల ఎక్సైజ్ స్టేషన్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.రెండు జిల్లాల్లో 202627 సంవత్సరానికి మద్యం దుకాణాల పునరుద్ధరణ, పునరుద్ధరణ కాని దుకాణాలకు కొత్త దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో అధికారులు, సిబ్బంది చేసిన కృషిని శ్రీదేవి అభినందించారు. కర్నూలు జిల్లాలో మొత్తం 109 మద్యం దుకాణాలకు గాను 107 దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

పునరుద్ధరణ పొందిన మద్యం దుకాణాలను మరో ప్రాంతానికి మార్చాలనుకునే యజమానులు సహేతుకమైన కారణాలతో సంబంధిత జిల్లా ఎక్సైజ్ అధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. అక్టోబర్ 8న దరఖాస్తుదారుల సమక్షంలో నిర్వహించనున్న లాటరీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. లాటరీలో ఎంపికైన దరఖాస్తుదారులు వెంటనే నాలుగో వంతు దుకాణ రుసుము, మూడో వంతు అనుమతి గది రుసుము చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

13 దుకాణాలకు దరఖాస్తులు కరువు

కర్నూలు జిల్లాలో కర్నూలు గ్రామీణ, ఎమ్మిగనూరు గ్రామీణ మండలాల్లో ఒక్కొక్క మద్యం దుకాణానికి, నంద్యాల జిల్లాలో 11 మద్యం దుకాణాలకు దరఖాస్తులు రాకపోవడంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని శ్రీదేవి సూచించారు. దరఖాస్తులు రాకపోవడానికి గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ 13 దుకాణాలకు త్వరలో మళ్లీ ప్రకటన వెలువడనున్న నేపథ్యంలో ఆసక్తి ఉన్న వ్యాపారులను గుర్తించి, మద్యం దుకాణాల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను వారికి వివరించి దరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.



దేవరగట్టు ఉత్సవాలపై ప్రత్యేక నిఘా

దసరా పండుగతో పాటు ఆలూరు పరిధిలో జరిగే దేవరగట్టు బన్నీ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని నాటు సారా తయారీ, పొరుగు రాష్ట్రాల మద్యం అక్రమంగా జిల్లాలోకి రాకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని శ్రీదేవి ఆదేశించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు అమలు బృందాలు, ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో ముమ్మర దాడులు నిర్వహించాలని ఆలూరు వలయ అధికారి సూచించారు.పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, అవసరమైన వారిని సంబంధిత తహసీల్దార్ల ఎదుట హాజరుపరిచి ముందస్తు బంధపత్రం తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తత

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల మద్యం, నకిలీ మద్యం జిల్లాలోకి ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని శ్రీదేవి సూచించారు. పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమ మద్యం రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పొరుగు రాష్ట్రాల మద్యం కేసులు, తీవ్రత కలిగిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న నిందితులను త్వరగా అరెస్టు చేయాలని సూచించారు. దర్యాప్తు పూర్తయిన వెంటనే న్యాయస్థానంలో అభియోగ పత్రాలు దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ అంశంపై సంబంధిత సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.సమావేశంలో సహాయ కమిషనర్ రావిపాటి హనుమంతరావు, కర్నూలు జిల్లా మద్యనిషేధ, ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్‌బాబు, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రాజశేఖర్ గౌడ్, రామకృష్ణారెడ్డి, విజయ్ కుమార్‌తో పాటు కర్నూలు, నంద్యాల జిల్లాల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

కోడూరు వడ్డేపల్లి లో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం.

సిడిపిఓ రేణుక.

రైల్వే కోడూరు అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్.

రైల్వేకోడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కోడూరు సెక్టార్ వడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

అంగన్వాడి ఉత్సవంలో భాగంగా సిడిపిఓ రేణుక మాట్లాడుతూగర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు, అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే బీఎస్ కిట్లు, గుడ్లు, పాలు తీసుకోవడంతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు, చిన్నారులకు అందించే బాలామృతం, ఈ బాలామృతం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా వివరించారు,

ప్రతి నెలా తల్లులు, 0 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లల బరువు, ఎత్తును అంగన్‌వాడీ కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అధికారులు తెలిపారు, అలాగే ప్రధానమంత్రి మాతృ యోజన పథకం కింద గర్భవతులకు ఆర్థిక సహాయం విడతల వారీగా అందజేయడం జరుగుతుందని తొలి కాన్పులో విడుదలవారీగా 5000 రూపాయలు రెండవ కాన్పులో ఆడబిడ్డ పుడితే ఆరువేల రూపాయలు మాతృమూర్తికి అందజేయడం జరుగుతుందని రేణుక తెలియజేశారు, అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల తల్లులు చిన్నారులను చేర్పించాలని ఈ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందివాలని తల్లులు విధిగా పిల్లల పట్ల శ్రద్ధ తీసుకొని కృషి చేయాలి అన్నారు,



కోడూరు వడ్డిపల్లిలో

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల అంగన్‌వాడీ కార్యకర్త ఓ. రెడ్డెమ్మ, ఆయా ఎన్. అనసూయతో పాటు పిల్లల తల్లులు పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగినది..

ఓబులవారిపల్లెలో...

ఓబులవారిపల్లె మండలం చిన్నంపల్లి పంచాయతీ చిన్నంపల్లి దళిత వాడలో బుధవారం నిర్వహించిన అంగన్వాడి ఉత్సవ కార్యక్రమం ఘనంగా జరిగినది, ఈ కార్యక్రమంలో గర్భవతులు, చిన్నారుల తల్లులతోపాటు, పలు పార్టీల నాయకులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు, సందర్భంగా సూపర్వైజర్ గుణవతి మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృ యోజన పథకం కింద మొదటి విడత గర్భవతులకు 5000 రూపాయలు విడతల వారీగా ప్రభుత్వం అందిస్తుందని రెండవసారి ప్రసాదంలో ఆడపిల్లకు జన్మనిచ్చితే ఆ తల్లికి 6000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని అంగన్వాడి సెంటర్ల ద్వారా గర్భవతులు పిల్లలు పౌష్టికాహారం అందుకోవాలని పిల్లలకు పౌష్టికాహారం సమృద్ధిగా అందించాలాన్నారు, గర్భవతులు అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేసుకోవాలని చిన్న పిల్లలను విధిగా అంగన్వాడి



చిన్నంపల్లిలో



ఎల్లాయపల్లిలో

కేంద్రాలకు పంపించాలని తద్వారా పౌష్టికాహారం పిల్లలకు అందుతుందని, ఈ అంగన్వాడి ఉత్సవం చిన్నంపల్లి, ఎల్లాయిపల్లి, చిన్నంపల్లి దళితవాడలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.

సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం

గ్రామీణుల ఆరోగ్యమే ప్రాధాన్యత.. ప్రతి పేదవాడికి వైద్యం

అందుబాటులోకి తేవడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



చిత్రంలో మాట్లాడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మల్లాపూర్ అక్టోబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)

మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావుతో కలిసి బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందన్నారు. వైద్యం కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించి, ప్రాథమిక ఆరోగ్య సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభంతో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయని తెలిపారు. సాధారణ అనారోగ్య సమస్యలకు ప్రాథమిక చికిత్సతో పాటు ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే, వ్యాధిని ముందుగానే గుర్తించి నివారించడమే ప్రజారోగ్యంలో కీలకమని అన్నారు. ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, చిన్న ఆరోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.మహిళలు, గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలని సూచించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య మౌలిక వసతులు భవనం వరకు పరిమితం కాకుండా ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించే కేంద్రాలుగా పనిచేయాలని అన్నారు. ఉప కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండేలా, అవసరమైన సేవలు నిరంతరాయంగా కొనసాగించేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

సాతారం ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు సులభతరమయ్యాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు.ఉప కేంద్రం పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు అందుతున్న వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆరోగ్య కార్యక్రమాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ

కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు స్థానిక ప్రజలకు ఉపయోగకరమైన సదుపాయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు భరోసా కలుగుతుందని తెలిపారు.ప్రాథమిక వైద్యం కోసం గ్రామస్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గుతుందని, అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, డీఎం అండ్ హెచ్ఓ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంబిస్తున్న మంత్రి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జువ్వాడి నర్సింగరావు.

కల్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి డిమాండ్

రైతులతో కలెక్టరేట్‌కు నిరసన ర్యాలీ. కర్నూలుకలెక్టర్‌కు వినతి

కల్లూరు ప్రతినిధి, అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)

నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు మండల రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు బిర్లా గేట్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలవేసి నివాళులర్పించి, జిల్లా కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.

కాటసాని రామభూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.పంటలు కళ్లముందే ఎండిపోతుంటే కరువు లేదని ఎలా చెబుతారు? కాటసాని రామభూపాల్ రెడ్డి కర్నూలు జిల్లా: ఎల్-నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, కల్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు,



వర్షాలు సకాలంలో కురుస్తాయని ఆశతో రైతులు పెట్టుబడులు పెట్టి సాగు ప్రారంభించారని, పంట ఒక దశకు వచ్చే వరకు కూలీల ఖర్చులు, విత్తనాలు, ఎరువులు తదితర వాటిపై భారీగా ఖర్చు చేశారని తెలిపారు. చివరకు కీలక దశలో వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల పరిస్థితి దారుణంగా ఉన్న సమయంలో కూడా కల్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకుండా ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తోందని ప్రశ్నించారు. పంట పొలాల్లోకి వెళ్లి పరిస్థితిని కళ్లారా పరిశీలిస్తే కరువు తీవ్రత అర్థమవుతుందని అన్నారు.రైతులు పంటల బీమా కోసం తమ వద్ద ఉన్న వస్తువులను తాకట్టు పెట్టి మరీ ప్రీమియం చెల్లించారని, అలాంటి రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. రైతులకు బీమా, నష్టపరిహారం, కరువు సహాయం అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.65 శాతానికి పైగా వర్షపాతం లోటు ఉంటే కరువు లేదంటారా.వ్యవసాయ అధికారులతో తాను మాట్లాడినప్పుడు, కల్లూరు మండలంలో వర్షపాతం లోటు 65 శాతానికి పైగా నమోదైందని, కరువు మండలంగా ప్రకటించాలని ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపించామని అధికారులు చెప్పారని కాటసాని తెలిపారు.ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నమోదైన వర్షపాతం లోటును పరిగణనలోకి తీసుకుని కరువు మండలంగా ప్రకటించాలని అధికారులు ప్రభుత్వానికి నివేదించినప్పటికీ, ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు.అధికారులు తమ పరిధిలో నివేదిక పంపించామని చెబుతున్నారు. మరి ఆ నివేదికపై నిర్ణయం తీసుకోవాల్సింది ఎవరు, అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

వాసవి మాత శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించుకోవాలి -అధ్యక్షుడు పెండ్యాల విజయకుమార్.



రైల్వే కోడూరు అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్.

మండల కేంద్రం రైల్వే కోడూరు లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకోవాలని రైల్వేకోడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెండ్యాల విజయకుమార్ అన్నారు, పరాభవ నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి శుద్ధ ద్వాదశి వరకు అంటే అక్టోబర్ 11 నుండి 22వ తేదీ వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్యులు జరుపుకోవాలన్నారు, 12 రోజుల పాటు సాగే ఉత్సవాల్లో ప్రతిరోజు భక్తులందరూ పంచామృత అభిషేకాలు, మధ్యాహ్నం పూజాదికాలు సమారాధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఆర్యవైశ్యులకు, భక్తులకు అందరికీ ఆత్మీయ ఆహ్వానం పలుకుతున్నట్లు సంఘం అధ్యక్షుడు పెండ్యాల అన్నారు, అక్టోబర్ 11 అన్న దీక్షాబంధన అలంకారముతో ప్రారంభమయ్యే ఉత్సవాల్లో వివిధ రూపాలలో దేవి దివ్య దర్శనం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు, వరుసగా జగన్మోహిని, సరస్వతి, గజలక్ష్మి, అన్నపూర్ణ, గౌరీ దేవి, వనవిహారిణి, మహిషాసురమర్దిని కాలింగ మర్దిని, వాసవాంబా దేవి, మహాలక్ష్మి, శయ్యాలంకారాలతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వన్నట్లు తెలిపారు, అక్టోబర్ 19న చండీ హోమం 20న విజయదశమి పర్వదినాన సర్వ గ్రామ దేవతలకు, శని పూజ, లక్ష్మీ పూజ జరగనున్నాయని, అక్టోబర్ 22 వసంతోత్సవముతో జయప్రదముగా ఉత్సవాలు ముగుస్తాయని ఆయన తెలియజేశారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల రోడ్డుకు సిసి రోడ్డు మంజూరు

టిడిపి, జనసేన ఇన్‌ఛార్జులకు విద్యార్థినుల కృతజ్ఞతలు





దేవనకొండ అక్టోబర్ 7(ప్రజా రిపబ్లిక్ న్యూస్):-కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు వెళ్లే మార్గంలో సిసి రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు కావడం పట్ల పాఠశాల విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు మంజూరుకు కృషి చేసిన ఆలూరు టిడిపి ఇన్‌ఛార్జి వైకుంఠ జ్యోతి, జనసేన ఇన్‌ఛార్జి తెర్నేకల్ వెంకప్పలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత ఎన్నో సంవత్సరాలుగా ఈ పాఠశాల రోడ్డు తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డంతా గుంతలమయమై నడవడానికి కూడా వీలు లేకుండా తయారయ్యేదని పాఠశాలకు బియ్యము కూరగాయలు నిత్యవసర సామగ్రి తీసుకోరావడానికి వాహనదారులు చాలా ఇబ్బంది పడేవారని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు రాకపోకలు సాగించే క్రమంలో గుంతల వల్ల తమ తల్లిదండ్రులు, తోటి విద్యార్థినులు పలుమార్లు కిందపడి తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేసుకున్నారు.ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న ఈ సమస్యను ఆలూరు టిడిపి ఇన్‌ఛార్జి వైకుంఠ జ్యోతి, జనసేన ఇన్‌ఛార్జి తెర్నేకల్ వెంకప్పల దృష్టికి తీసుకెళ్లగా, వారు ప్రత్యేక చొరవ చూపి అధికారులతో మాట్లాడి సిసి రోడ్డు మంజూరయ్యేలా కృషి చేశారు. రోడ్డు నిర్మాణానికి అనుమతులు రావడం ద్వారా తమ ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయని, కూటమి నాయకుల చొరవ అభినందనీయమని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఘన స్వాగతం



రేణిగుంట: అక్టోబర్ 7(రిపబ్లిక్ న్యూస్)

హైదరాబాద్ విమానాశ్రయం నుండి బుధవారం మధ్యాహ్నం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న బి. ఆర్. ఎస్ మాజీమంత్రి,సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఘనంగా స్వాగతం లభించింది.యాదవ సంఘం సభ్యులు సుమారు 400 మంది బైక్ ర్యాలీగా వచ్చి ఆయనకు పూల మాలలతో స్వాగతం పలికారు.రోడ్డు మార్గంలో బాణాసంచా నడుమ పెద్ద ఎత్తున అభిమానులు కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం రోడ్డు మార్గాన శ్రీకాళహస్తికి బయలుదేరి వెళ్లారు. స్వాగతం పలికిన వారిలో ప్రిన్స్ బాబు, స్మార్ట్ బుజ్జి,యాదవ సంఘం నాయకులు శంకర్ యాదవ్, బడి సుధా యాదవ్,తదితరులు ఉన్నారు.

పీ4 రీ-వెరిఫికేషన్‌లో బంగారు కుటుంబాల గుర్తింపు

పెద్దకడుబూరు మండలంలో 10 గ్రామాల్లో డోర్ టు డోర్ సర్వే పూర్తి





ఎమ్మిగనూరు, అక్టోబర్, 7,(ప్రజా రిపబ్లిక్ న్యూస్): జిల్లా కలెక్టర్ ఆదేశాలు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సూచనల మేరకు మంత్రాలయం నియోజకవర్గంలోని 80 గ్రామాల్లో పీ4 రీ-వెరిఫికేషన్ డోర్ టు డోర్ సర్వే కొనసాగుతోంది. ఇందులో భాగంగా పెద్దకడుబూరు మండలంలో యంగ్ ప్రొఫెషనల్, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో సుమారు 10 గ్రామాల్లో సర్వే పూర్తయింది.సర్వేలో భాగంగా నిజమైన బంగారు కుటుంబాలను గుర్తించడంతో పాటు, కొత్తగా గుర్తించిన బంగారు కుటుంబాలను కలిసి వారి అవసరాలను తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలకు అత్యవసరంగా అవసరమైన సేవలు, కమ్యూనిటీ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను కూడా గుర్తించారు.సేకరించిన వివరాలను క్రోడీకరించి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించనున్నట్లు యంగ్ ప్రొఫెషనల్ డాక్టర్ కె. రాజు తెలిపారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ 2047' లక్ష్య సాధన దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు.

మల్లాపూర్‌లో గిరిజన మినీ గురుకులం, మోడల్ స్కూల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.





మల్లాపూర్ అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)
మల్లాపూర్ మండల కేంద్రంలోని గిరిజన మినీ గురుకులం, టీజీ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం సందర్శించి, విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధనా విధానం, విద్యార్థుల విద్యా ప్రగతి, తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, భోజనం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, బోధనా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంపొందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా సంస్థల్లో అవసరమైన అన్ని వసతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లికొండ నరేష్, జిల్లా విద్యాధికారి కె. రాము, తహసీల్దార్, ఎంపిడివో, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

అల్లీపూర్, కిస్టంపేట్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



రాయికల్ మండలం అక్టోబర్,07(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టం పేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నుంచి పోచమ్మ గుడి వరకు ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.అనంతరం అల్లిపూర్ గ్రామంలో బైపాస్ రోడ్డులో 10 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,సర్పంచులు ఆకుల అంజన్న గౌడ్, ఎంబారీ గౌతమి వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తంగెళ్ల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, రాయికల్ పీఏసీఎస్ చైర్మన్ఎనుగుమల్లారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముఖీద్,,స్పందన సాగర్ రావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుపతి గౌడ్, సత్తయ్య,ఉప సర్పంచ్ లు, మండల, గ్రామ నాయకులు, సర్పంచులు, వివిధ హోదాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతుల కు త్రీ ఫీస్ విద్యుత్ ఇవ్వండి

మోటార్లు కాలిపోతున్నాయి

- రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్దశీడి భూమరెడ్డి




రాయికల్ మండలం అక్టోబర్,07(రిపబ్లిక్ న్యూస్)
రైతే దేశానికి వెన్నెముక రైతు లేనిదే రాజ్యం లేదు అని జై జవాన్ జై కిసాన్ అలాంటి కిషన్ రైతులు ఈరోజున రోడ్డున పడుతున్నారు ఇలాంటి సమయంలో రైతు కు ఎలినోను ప్రభావంతో పంట పండించడానికి నీళ్లు లేక నూతులలో నీళ్లు ఉండి వాటిని బయటకు రావాలంటే విద్యుత్ అవసరం ఆ విద్యుత్తు మాత్రం రైతులకు అందించక రైతులు గోడున ఏడుస్తున్నారు మేము ఏమి చేస్తే బతుకుతాం ఎలా వ్యవసాయం లేనిది సన్న కారు చిన్న కారు రైతులు పండించే పంటపై ఆధారపడి ఉండడం నిజమే కానీ ప్రభుత్వాలు రైతులు అవసరం ఉన్న విద్యుత్ సరఫరా చేయక రైతులు గొడున ఏడుస్తున్నారని రాయికల్ మాజీ సర్పంచ్ ఏద్దండి భూమరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో విద్యుత్ సరిగా లేక త్రీ ఫీస్ విద్యుత్ సరిగా రాక మోటర్లు కాలిపోవడం జరుగుతుంది వ్యవసాయం చేస్తే లాభం లేక అలాంటి వ్యవసాయానికి నూతి ఉండి కరెంటు వచ్చిన త్రీఫేస్ రాక విద్యుత్ మోటర్లు కాలిపోతున్నాయి ఈ విషయంలో ప్రభుత్వాలు ఏవైనా ఉండని కానీ రైతులను మాత్రం రోడ్డు ఈడ్చడం బాగోలేదు ఉన్న విద్యుత్ అయినా త్రీఫేస్ ఇచ్చి రైతులకు నష్టం జరగకుండా త్రీ ఫీస్ విద్యుత్ సరఫరా చేయాలని ఎద్దశీడి భూమారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు

తెలంగాణ విద్యుత్ వినియోగదారుపై అదనపు భారం మోపద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన.

-బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి

రాయికల్ మండలం అక్టోబర్ 07(రిపబ్లిక్ న్యూస్)
ట్రూ అప్ ద్వారా ప్రజలపై భారం మోపవద్దని తెలంగాణ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపిన వినతి పత్రంలో కోరారు రాష్ట్రంలో మొత్తం 7635-22 కోట్ల రూపాయలను అవసరం వీటిలో వ్యవసాయ రంగం కు 2214-99 ఉండగా నవంబర్లో యూనిట్కు0-35 డిసెంబర్లో 0-50 రూపాయల చొప్పున విద్యుత్ వినియోగదారులపై ప్రభుత్వం భారం మోపాలని చూస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు 2022టూ 23, 2023 టు 24 బకాయిలను ఇప్పుడు వినియోగదారులపై రుద్దడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు రాష్ట్రంలో ఎలీ నినో ప్రభావంతో పాటు బొగ్గు శేఖరనలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో పవర్ జనరేషన్ అవకాశం ఉండి కూడా జనరేషన్ యూనిట్స్ కు షాట్ డౌన్ చేసే



పరిస్థితి అవడంతో ఒకవైపు వ్యవసాయ రంగానా విద్యుత్ సరఫర ఓవర్ లోడ్ బ్రేక్డౌన్స్ తో రైతాంగం ఇబ్బందులను తోడుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులపై నుండి వసూలు చేయలాని ప్రభుత్వం నిర్ణయం తీసుకుశీది అదే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఈఆర్సి నిర్ణయానికి అనుకూలంగా పిఆర్సి ట్రూ ఆర్ సి చార్జెస్ 4498 కోట్ల రూపాయలు వసూలు చేయవలసింది ఉండగా వినియోగుధారులపై ఏమాత్రం భారం వేయకుండా మొత్తం చార్జెస్ ప్రభుత్వమే భరిస్తుంధి కావున రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినొ అడ్వాన్స్ సీజనల్ కండిషన్స్ కి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విద్యుత్ వినియోగదారులు అందరూ విద్యా వైద్యం సేవలకు తోడు ఉపాధి రంగాల కూడా ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట తెలంగాణ రాష్ట్రంలో కూడా సంవత్సరాలకు సంబంధించిన టీజీ ఈఆర్సి నిర్ణయం అనే నేపంతో చార్జెస్ వియోగాదారులపై ఏ విధమైన భారం వేయకుండా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా మొత్తం చార్జెస్ 7635.22 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జీవన్ రెడ్డి కోరారు

మల్లాపూర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

బోనాలు, అన్నదానాం, కుంకుమార్చనలతో దుర్గాదేవి వేడుకలు



మల్లాపూర్ అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)
మల్లాపూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 11-10-2026 ఆదివారం నుండి 20-10-2026 మంగళవారం వరకు నిర్వహించనున్న దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల కరపత్రం బుధవారం రోజున నవదుర్గ సేవాసమితి సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించబడింది. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా అక్టోబర్ 14న హనుమాన్ దేవాలయం నుండి నవదుర్గ దేవి మండపం వరకు భక్తులతో మహా "బోనాలు" ఊరేగింపు, అక్టోబర్ 15న భక్తులందరికీ విశేష "అన్నదానం" కార్యక్రమం, మరియు అక్టోబర్ 16న మహిళలచే అత్యంత భక్తిశ్రద్ధలతో "కుంకుమ పూజలు" నిర్వహించనున్నారు; అలాగే అక్టోబర్ 19న సాయంత్రం 7:30 గంటలకు నంది విగ్రహం వద్ద ప్రతిష్టాత్మకమైన మహిషాసుర సంహారం ఘట్టం జరగనుండగా, ఈ వేడుకలన్నింటిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, నవదుర్గ సేవా ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు.

రాయికల్లో కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయనిధి ద్వారా 101 మందికిరూ.38లక్షల40వేల విలువైన చెక్కులను పంపిణీ

-పట్టణ పద్మశాలి సేవా సంఘం భవనంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్







రాయికల్ మండలం అక్టోబర్,07(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రాయికల్ పట్టణం, మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయనిధి చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాయికల్ పట్టణం, మండలానికి చెందిన 26 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన రూ.26.03 లక్షల విలువైన చెక్కులను 101మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.38లక్షల40వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మీ పథకం, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, ఎంపీడీవో చిరంజీవి,ఎంఆర్ఓ నాగార్జున, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగుమల్లా రెడ్డి, తంగెళ్ల రమేష్, కోల శ్రీనివాస్,కౌన్సిలర్ గంగాధర్, కో-ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి సిక్స్ లైన్ హైవేలో ఘనంగా 'జమ్ జమ్' హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి...



రేణిగుంట అక్టోబర్ :7(రిపబ్లిక్ న్యూస్)శ్రీకాళహస్తి సిక్స్ లైన్ హైవేలోని ఏర్పేడు మేర్లపాక టోల్ ప్లాజా సమీపంలో నూతనంగా నిర్మించిన 'జమ్ జమ్' హోటల్‌ను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బుధవారం వైభవంగా ప్రారంభించారు. జమ్ జమ్ హోటల్ గ్రూప్ అధినేత ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బొజ్జల, హోటల్ నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో నేషనల్ హైవే రాకతో రవాణా సౌకర్యాలు ఎంతో మెరుగయ్యాయని, మేర్లపాక టోల్ ప్లాజా వద్ద అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మించిన 'జమ్ జమ్' హోటల్ ప్రయాణికులకు, స్థానికులకు నాణ్యమైన ఆహార సేవలు అందించడానికి ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు. వ్యాపార రంగాలు విస్తరించడం ద్వారా స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంటూ, హోటల్ యాజమాన్యానికి, నిర్వాహకులకు ఆయన వ్యాపారంలో మంచి విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు, శివశంకర్ రెడ్డి, ఎంఆర్ఓ రాజశేఖర్, గాలి కృష్ణవేణి, మోహన్ నాయుడు, బత్తల గిరి నాయుడు, సూరి నాయుడు, రాఘవేంద్ర, గుణా యాదవ్, బాబు నాయుడు, కేశినేని సుబ్రమణ్యం, రాచేటి సుబ్రమణ్యం, చంద్ర శేఖర్ నాయుడు, మునిరెడ్డి, కేకే రమణ, కాంట్రాక్టర్ బాలాజీ, బి. మునిరాజ యాదవ్, నారాయణ, చంద్ర, సురేష్, నరసింహులు, శీను, నరసింహులు నాయుడు, సుధాకర్ రెడ్డి, సదాశంకర, వై. మనోహర్ నాయుడులతో పాటు స్థానిక అధికారులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలి..

-ఇటిక్యాల పిఏసీఎస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్







రాయికల్ మండలం అక్టోబర్,07(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసీఎస్) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పిఏసీఎస్ చైర్మన్ మర్రిపల్లి శ్రీనివాస్ గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, రైతులకు అవసరమైన సేవలు సకాలంలో అందించాలని సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో పీఏసీఎస్‌లు కీలక పాత్ర పోషించాలని, నూతన కార్యవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,సర్పంచ్ నీరటి శ్రీనివాస్, రాయికల్ ఏఎంసీ చైర్మన్ రవీంద్రరావు, పాక్స్ చైర్మెన్ లు ఏనుగు మల్లారెడ్డి,తంగెళ్ల రమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాన్లు, సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేందర్ నాయక్,ప్రధాన కార్యదర్శి ముఖీద్, పాక్స్ డైరెక్టర్ లు ఎలేటి జిలందర్ రెడ్డి, నాగిరెడ్డి నరసరెడ్డి, శంకర్, సిరికొండ శంకర్, బూసవేని రమేష్, సురకంటి రాజు, మారాసు గంగారాజం, మారంపల్లి రాజు, నాయిని దేవయ్య, గుండా వెంకయ్య, జగడం అనంతస్వామి, పోతరాజు గంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.
అలాగే రాయికల్ మండల నాయకులు, సర్పంచులు చర్ల కొండాపూర్ సర్పంచ్ దేవుని రవి,ఉపసర్పంచులు, రైతులు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

స్థానిక సంస్థలపోరు కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలి.

ముక్కా రూపానంద రెడ్డి.

రైల్వే కోడూరు అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్.

రానున్న స్థానిక సంస్థల పోరులో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులన్నీ విభేదాలను పక్కనపెట్టి,సమష్టిగా, సమన్వయంతో కష్టపడి పనిచేయాలని రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, కూడాచైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు,

రైల్వే కోడూరులోని రాజ్ కన్వెన్షన్‌లో ముక్కా రూపానంద రెడ్డి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి టీడీపీ సమన్వయ సమావేశం బుధవారం జరిగినది,ఈ సమావేశానికి తిరుపతి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల అబ్జర్వర్ నూకసాని బాలాజీ,మరియు రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు,రైల్వేకోడూరు నియోజకవర్గ రెగ్యులర్ అబ్జర్వర్ నాగేశ్వరరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్ నాయుడు, రాష్ట్ర ఖాదీ పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి, రాష్ట్ర సాంస్కృతిక మండలి విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్, రాష్ట్ర టిడిపి గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పులేల రమేష్ బాబు, మహిళా





నాయకురాలు అనిత దీప్తి ,జయప్రకాశ్ , మైనార్టీ నాయకుడు జమీర్ అక్బరుద్దీన్ భాష, బొమ్మవరం సీనియర్ నాయకుడు ఉమ్మల రాజు సుబ్బరాజు, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల తో పాటు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ఈ సమావేశమునకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఐదు మండలాల్లో పార్టీని మరింత పటిష్టం చేస్తూ, నాయకులు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.

కూటమి అభ్యర్థుల విజయమే ప్రధాన లక్ష్యంగా ప్రతి మండలంలో సమష్టి కృషి చేయాలని, పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ముక్కా రూపానంద రెడ్డి కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకుని, కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాస్టర్ల సేవలో నిజాయితీ అవసరం

మినిస్ట్రీస్ హుబ్లీ వ్యవస్థాపకుడు పాస్టర్ కె.ఓబుల్‌రావు

అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్)

పాస్టర్లు నిజాయితీ, సేవాభావంతో తమ బాధ్యతలను నిర్వహిస్తూ దేవునిపై విశ్వాసంతో ముందుకు సాగాలని మెస్సయ్య మినిస్ట్రీస్ హుబ్లీ వ్యవస్థాపకుడు పాస్టర్ కె.ఓబుల్‌రావు అన్నారు. క్రీస్తును పునాదిగా చేసుకుని చేపట్టే సేవా కార్యక్రమాలు నిలకడగా ఉంటాయని పేర్కొన్నారు. అనంతపురం డిస్ట్రిక్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 76వ సర్వసభ్య సమావేశం బుధవారం అనంతపురంలోని యేసు కృపా మందిరంలో అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాస్టర్ విజయ్‌సింహ ప్రార్థనతో సమావేశం ప్రారంభమైంది. దైవ సేవకులు భక్తి గీతాలు ఆలపిస్తూ దేవుని స్తుతించారు.

అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ పాస్టర్ పి.మార్క్ ఆధ్వర్యంలో ఆరాధన కార్యక్రమం నిర్వహించారు.

ఉపకార భావంతో సేవ చేసే వారు తప్పక వర్ధిల్లుతారు

అనంతరం ముఖ్య ప్రసంగీకుడు పాస్టర్ కె.ఓబుల్‌రావు మాట్లాడుతూ సంఘాన్ని కాపాడే బాధ్యతను ప్రతి సేవకుడు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. తాము చేసే పని, జీవించే విధానం ఒకరోజు తేటతెల్లమవుతాయని తెలిపారు.ఉపకార భావంతో, యథార్థతతో, దేవునిపై







నమ్మకంతో సేవ చేసే వారు తప్పక వర్ధిల్లుతారని ఆయన అన్నారు. సేవకులు తమ బాధ్యతలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.సమావేశంలో వైస్‌ప్రెసిడెంట్ పాస్టర్ పి.మార్క్, సెక్రటరీ పాస్టర్ జి.ఆర్.ఆనంద్, ట్రెజరర్ పాస్టర్ కె.జీవన్‌బాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాస్టర్ జాషువా జహంగీర్, పాస్టర్ శాంతవర్ధన్, పాస్టర్ విజయ్‌సింహ, పాస్టర్ లాబాను సుధాకర్ పాల్గొన్నారు.గౌరవ సలహాదారులు పాస్టర్ శ్యాంసన్ నాయక్, పాస్టర్ గిద్యోను, పాస్టర్ చల్లా కిషోర్‌చౌదరి, బిషప్ వాసు అనిల్‌కాంత్, బిషప్ వై.ప్రసాద్‌బాబు, సరళా చంద్రశేఖర్, పాస్టర్ ప్రకాష్‌బాబు, పాస్టర్ అనిల్ జాషువా తదితరులు హాజరయ్యారు.

చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేత

ఉరవకొండకు చెందిన పాస్టర్ డేవిడ్‌రాజు చర్చి నిర్మాణానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం

గౌరవ అతిథులను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. పాస్టర్ శ్యాంసన్ నాయక్, బిషప్ వాసు అనిల్‌కాంత్, పాస్టర్ చల్లా కిషోర్‌చౌదరి, బిషప్ వై.ప్రసాద్‌బాబు, పాస్టర్ ప్రకాష్‌బాబు తదితరులు ప్రార్థనలు చేశారు.పాస్టర్ అనిల్ జాషువా ముగింపు ప్రార్థన నిర్వహించగా, పాస్టర్ గిద్యోను ఆశీర్వాద ప్రార్థన చేశారు. అనంతరం ప్రేమ విందుతో కార్యక్రమం ముగిసింది.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఉద్యోగుల దీక్షకు ప్రజాసంఘాల మద్దతు

అనంతపురం వైద్యం, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రి వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన దీక్ష బుధవారం రెండో రోజుకు చేరింది. ఉద్యోగుల దీక్షకు వివిధ ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం చైర్మన్ శరత్‌బాబు అధ్యక్షతన దీక్ష కొనసాగుతోంది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎర్రిస్వామి, టౌన్ కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ, పట్టణ పేదల సంఘం ఉపాధ్యక్షుడు ఫక్రుద్దీన్, టౌన్ కమిటీ సభ్యుడు మున్నా, ఓపీడీఆర్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి



మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004లో కాంట్రాక్టు విధానం తీసుకురావడంతో ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. కాంట్రాక్టు ఉద్యోగులకు చాలీచాలని వేతనాలు చెల్లిస్తూ అధిక పనిభారం మోపుతున్నారని ఆరోపించారు. ఒక ఉద్యోగికి దక్కాల్సిన వేతనంతో పలువురిని పనిచేయించుకునే పరిస్థితి నెలకొందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఇప్పటివరకు కాంట్రాక్టు ఉద్యోగులను పూర్తిస్థాయిలో రెగ్యులర్ చేయలేదని పేర్కొన్నారు.కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం, పిల్లలను చదివించడం కష్టంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పని ఒత్తిడి కారణంగా కుటుంబానికి సమయం కేటాయించలేని పరిస్థితి ఉందన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఉద్యోగుల డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఐఎఫ్‌టీయూ, అఖిల భారత రైతు కూలీ సంఘం, పీడీఎస్‌యూ, పట్టణ పేదల సంఘం తదితర ప్రజాసంఘాలు వారికి అండగా నిలుస్తాయని నాయకులు తెలిపారు.

తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం

నియోజకవర్గాల నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి -బాలకృష్ణ సహకారంతో శాశ్వత పరిష్కారం : ఎం.ఎస్.రాజు

మడకశిర సంక్షేమం, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):

మడకశిర, హిందూపురం నియోజకవర్గాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు రానున్న రెండేళ్లలో శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు, శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు తెలిపారు. బాలకృష్ణ సహకారంతో భావితరాలకు నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మడకశిర క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎన్ఎస్ఆర్‌డీడబ్ల్యూఎస్ పథకం పనితీరుపై డివిజన్, జిల్లాస్థాయి అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాలు, అందుబాటులో ఉన్న వనరులు, తక్షణం చేపట్టాల్సిన చర్యలు, దీర్ఘకాలిక పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు. కొన్ని గ్రామాల్లో అత్యవసర ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అవసరమైన నిధులను సద్వినియోగం చేసుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. మడకశిర





నియోజకవర్గంలో నీటి సమస్య దశాబ్దాలుగా కొనసాగుతున్నదని, దీనికి వర్షాభావ పరిస్థితులు తోడై ఇబ్బందులు మరింత పెరిగాయని ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. హిందూపురం, మడకశిర నియోజకవర్గాల నీటి సమస్యలను త్వరలో బాలకృష్ణతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. రానున్న రెండేళ్లలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల, అగళి మండలాలను కరవు మండలాలుగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లో హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపైనా అధికారులతో చర్చించారు. సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి సమావేశంలో తీర్మానం చేశారు.

డ్రాప్‌అవుట్లు లేకుండా చూడాలి

క్షేత్రస్థాయిలో కలెక్టర్ తనిఖీలు -శానిటరీ పనులు వేగవంతం చేయాలి

అంగన్‌వాడీ, వెలుగు, హెల్త్ క్లినిక్, పాఠశాల పరిశీలన

రాయదుర్గం/డీ.హీరేహాల్,
అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):



ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరమై డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ దృష్టి సారించారు. డీ.హీరేహాల్ మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన ఆయన.. అంగన్‌వాడీ కేంద్రం నుంచి పాఠశాల వరకు వరుస తనిఖీలు నిర్వహించారు. లోపాలు కనిపిస్తే అక్కడికక్కడే అధికారులకు సూచనలు చేస్తూ.. పనుల పురోగతిపై ఆరా తీశారు.మొదట డీ.హీరేహాల్ కోటవీధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.. చిన్నారులకు అందుతున్న మెనూ, భోజన వసతులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు.అనంతరం డీఆర్డీఏ వెలుగు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద చేపడుతున్న శానిటరీ కాంప్లెక్స్, మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్వయం సహాయక సంఘాల పనితీరుపైనా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సంఘాల రికవరీ, ఆర్థిక పురోగతి, ఓవర్‌డ్యూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు సక్రమంగా సాగుతున్నాయా లేదా అనే అంశాలపై అధికారులను వివరాలు కోరారు.తదుపరి విలేజ్ హెల్త్ క్లినిక్‌ను తనిఖీ చేసిన కలెక్టర్.. గ్రామీణులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

మడేనహళ్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి పెట్టాలని సూచించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దాసనాయక్, ఏపీఎం రామకృష్ణ, సీసీలు, యానిమేటర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలకు ప్రాధాన్యం

పామిడి అక్టోబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)



పామిడి పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బి. మనోహర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం సీఐ పోలీస్ సిబ్బందితో సమావేశమయ్యారు. పామిడి మండల పరిధిలో శాంతిభద్రతల పరిస్థితి, నమోదైన కేసులు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై స్పందించి, సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు ప్రజల సహకారం అవసరమని సీఐ బి. మనోహర్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రత, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని చెప్పారు. సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

హైవే పనులు వెంటనే ప్రారంభించాలి

గుంతకల్ అక్టోబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)



నేషనల్ హైవే పనులను వెంటనే ప్రారంభించి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని టీవీ స్టేషన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా హైవేపై వాహనాలను నిలిపివేసి నిరసన తెలిపారు.వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హైవే పనులు పూర్తికాకపోవడంతో రహదారులు ప్రమాదకరంగా మారాయని ఆరోపించారు. నెల వ్యవధిలో రెండు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే హైవే పనులు పూర్తి చేసి భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించడంలో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. హైవే పనులు ప్రారంభించకపోతే ప్రజల తరఫున మరింత పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రూ.41.39 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

193 చెరువులు, రెండు రిజర్వాయర్లకు కృష్ణా జలాలు

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





శ్రీ సత్యసాయి/కొత్తచెరువు,అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. కొత్తచెరువు మండలంలో రూ.41.39 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 47 అభివృద్ధి పనులను పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడి అభివృద్ధి విజన్‌తో పుట్టపర్తి నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనపై విమర్శలు చేస్తూ.. అప్పట్లో నియోజకవర్గ అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.పుట్టపర్తి ప్రాంతానికి భారీ పెట్టుబడులు, పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో సుమారు రూ.లక్ష కోట్లతో 5వ తరం ఫైటర్ జెట్ తయారీ పరిశ్రమ ఏర్పాటు కానుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు పుట్టపర్తి పారిశ్రామిక ప్రగతికి గేమ్‌చేంజర్‌గా మారడంతో పాటు స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.